

నేటి నుంచి 'భరోసా'

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నాలుగు పథకాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. 8లో▸



పెళ్లి చేసుకోమంటే..

షాద్‌నగర్‌లో ఈ నెల 20న జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. వివరాలను ఏసీపీ వెల్లడించారు. 8లో▸



ప్రత్యేక పాలన!

మున్సిపల్, కార్పొరేషన్ల పాలకవర్గాల గడువు నేటితో ముగియనుంది. ప్రత్యేక అధికారుల పాలన అనివార్యమైంది. 8లో▸

న్యూస్‌రీల్

రూ.కోటి విలువ చేసే గంజాయి కాల్చివేత



నందిగామ: షాద్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 17 కేసుల్లో స్వాధీనం చేసుకున్న సుమారు రూ.కోటి విలువ చేసే గంజాయిని ఎక్సైజ్ అధికారులు శనివారం మోత్కులగూడ శివారులోని ఓ పరిశ్రమలో కాల్చివేశారు. డ్రగ్స్ డిస్పోజబుల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ ఆదేశాల మేరకు శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ, ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి, షాద్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ దేవేందర్‌తో కలిసి గంజాయి, డ్రగ్స్‌ను ధ్వంసం చేశారు. 19 కిలోల గంజాయి, 3.99 కిలోల గంజాయి చాక్లెట్లు, 4.6 కిలోల క్లోరోహైడ్రేడ్, 2.07 కిలోల ఓపీఎం, 833 కేజీల ఓపీఎం అనుబంధ డ్రగ్స్‌ను కాల్చివేసినట్లు వారు తెలిపారు. డ్రగ్స్ కాల్చివేసిన ఎక్సైజ్ యంత్రాంగాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి అభినందించారు.

గిరిజనుల భూములు లాక్కుంటే సహించేది లేదు



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

శంకర్‌పల్లి: మండలంలోని కొండకల్ తండాలో పలు ప్రైవేట్ కంపెనీలు గిరిజనుల భూములు అక్రమంగా లాక్కోవడం అన్యాయమని, అలాంటి వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. కొండకల్ తండాలో గిరిజనులు చేపడుతున్న నిరసనలకు శనివారం ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజనుల పొట్ట కొడితే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరని హెచ్చరించారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించాలని, న్యాయబద్ధంగా గిరిజనులకు రావాల్సిన భూములను వారికి దక్కేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, న్యాయవాది కృష్ణ, తండావాసులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

చేవెళ్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీల హామీలు అమలు కావడం లేదని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్న సీపీఐకి ప్రజల నుంచి పూర్తి మద్దతు లభిస్తోందని చెప్పారు. పార్టీ వంద వసంతాల వేడుకల్లో భాగంగా ఈ నెల 28న చేవెళ్లలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నట్టు చెప్పారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి కె.రామస్వామి, నాయకులు ప్రభులింగం, సత్తిరెడ్డి, కె. శ్రీనివాస్, సుధీర్, జంగయ్య, సత్యనారాయణ, మంజుల, అంజయ్య, మక్బుల్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర శుభాకాంక్షలు

అనంతగిరి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలకు మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ గణతంత్ర దినోత్సవం రోజు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నాలుగు పథకాలను అమలు చేయబోతోందని తెలిపారు. ప్రజలంతా ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కీర్తి కిరీటాలు

వివిధ రంగాల్లో విశేషంగా రాణిస్తున్న ఉమ్మడి జిల్లా వాసులు

- స్వయం స్వావలంబన దిశగా అడుగులు
- దేశ రక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న యువకులు
- గణతంత్ర భారతావనిలో సుసంపన్న మార్పులు

76 ఏళ్ల గణతంత్ర భారతావనిలో ఎన్నో విజయాలు.. కీర్తి కిరీటాలు.. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు.. ఇలా చెప్పుకొంటూ పోతే కోకొల్లలు.. రక్షణ, సేవ.. స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తున్న పలువురు మిగిలిన వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పలు గ్రామాలకు చెందిన యువకులు సైన్యంలో చేరి దేశ రక్షణలోనే కాకుండా అంతర్జాతీయ సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నారు. వ్యవసాయం, స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తున్న మహిళలు తామెవరికీ తీసిపోమని చాటిచెబుతున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిపై 'సాక్షి' ప్రత్యేక కథనం..


దేశ రక్షణలో 'పెద్ద'మంగళారం



నేతాజీ విగ్రహానికి సెల్యూట్ చేస్తున్న విశ్రాంత ఆర్మీ జవాన్లు

మొయినాబాద్: మండలంలోని పెద్దమంగళారం గ్రామానికి చెందిన 20 మంది ఆర్మీలో పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన కొండా వెంకటరంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొండా లక్ష్మారెడ్డి, చిరాగ్ ప్రతాపలింగంగౌడ్ ఈ గ్రామ వాసులే. సిద్ధాంతి రామస్వామిగౌడ్, సిద్ధాంతి లక్ష్మయ్యగౌడ్, పొన్న హరిబాబు, పాటి రామ్‌రెడ్డి, బులించెరువు కృష్టారెడ్డి, పొన్న ప్రభాకర్, కరికె పాండుకుమార్, చేగూరి వీరస్వామిగౌడ్, కరిక యాదయ్య, బద్దం ప్రతాప్‌రెడ్డి, కమ్మరి కృష్ణ, చెరుకుపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మందడి రంగారెడ్డి, మందడి రాంచంద్రారెడ్డి, కావలి లక్ష్మీనారాయణ, సిద్ధాంతి రాజుగౌడ్, వెంకటరామిరెడ్డి, అనిల్‌కుమార్, కరికె శ్రీశైలం, బులించెరువు వీరేందర్‌రెడ్డి భారత సైన్యంలో చేరి సేవలందించారు. ప్రస్తుతం వీరేందర్‌రెడ్డి ఒక్కరే ఆర్మీలో పనిచేస్తున్నారు. మిగిలిన వారంతా ఉద్యోగ విరమణ పొందారు. వీరిలో సిద్ధాంతి రామస్వామిగౌడ్, సిద్ధాంతి లక్ష్మయ్యగౌడ్, పొన్న హరిబాబు, పాటి రామ్‌రెడ్డి రిటైర్ అయిన తరువాత మరణించారు. విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు గత ఏడాది గ్రామంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఢిల్లీలో పార్లమెంట్ భవనం ముందు ప్రాణత్యాగం చేసిన మందడి యాదిరెడ్డి సైతం పెద్దమంగళారం గ్రామ వాసే.

ఆర్మీ అడ్డా.. అగ్గనూరు



అగ్గనూరు గ్రామం వ్యూ



మిలటరీ ఆస్పత్రి వద్ద ఆర్మీ జవాను హన్మంతు

యాలాల: అగ్గనూరు.. ఈ గ్రామం పేరు వింటే గుర్తుకు వచ్చేది ఆర్మీ జవాన్లే.. ఒక్క సైనికులే కాదు గ్రామం నుంచి పోలీసులు, ఉపాధ్యాయులు, డాక్టర్లుగా రాణిస్తున్నారు. అగ్గనూరు గ్రామ జనాభా సుమారు రెండు వేలు. ఆర్మీలో చేరేందుకు యువత ఎక్కువగా ఆసక్తి చూపుతారు.. ఇందుకు కారణం లేకపోలేదు. గతంలో భారత సైన్యంలో పని చేసిన వారు యువతను ఆ దిశగా ప్రోత్సహిస్తారు.. ప్రస్తుతం గ్రామం నుంచి 20మంది దేశ రక్షణలో పాలుపంచుకుంటున్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత సివిల్ పోలీసులుగా పని చేస్తున్న వారు కూడా ఉన్నారు.

దేశం కంటే ఏదీ ఎక్కువ కాదు



దేశ భద్రత, సేవల కోసం ఆర్మీని ఎంచుకున్నా. ప్రస్తుతం ఫరీద్‌కోట్ మిలటరీ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్నా.. కుటుంబానికి, స్నేహితులకు, పండుగలకు దూరంగా ఉంటున్నా.. అవేవీ దేశ సేవ కంటే ఎక్కువ కాదనిపిస్తుంది. మా గ్రామం నుంచి పదుల సంఖ్యలో ఆర్మీలో చేరడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో మరింత మంది చేరుతారని భావిస్తున్నా.

– హన్మంతు, ఆర్మీ జవాను

గొప్పగా ఫీలవుతా



దేశ రక్షణలో భాగస్వామి కావడం ఎంతో గొప్పగా ఫీలవుతా. సరిహద్దులో కాపలా కాస్తూ స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం గొప్ప అనుభూతినిస్తుంది.. భరత మాత రుణం తీర్చుకునే అవకాశం మాకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. దేశ సేవలో మా గ్రామ యువత ముందుండడం ఆనందం కలిగిస్తోంది.

– ఇర్ఫాన్, ఆర్మీ జవాను

మహిళా శక్తి క్యాంటిన్



క్యాంటీన్‌కు వచ్చిన కస్టమర్లకు వడ్డిస్తున్న మహిళా సంఘం సభ్యురాలు

పరిగి: మహిళలు సంఘంగా ఏర్పడి స్వయం ఉపాధి రంగంలో రాణిస్తున్నారు. ఐకేపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి క్యాంటిన్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. పరిగి మండలం చిట్యాల గ్రామానికి చెందిన బతుకమ్మ మరో నలుగురు కలిసి మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మహిళా శక్తి పేరిట క్యాంటిన్ నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో క్యాంటిన్ ఏర్పాటు చేశారు. వీరికి మండల సమాఖ్య రూ.3 లక్షల రుణం అందించి అండగా నిలిచింది. రెండు నెలల్లో వ్యాపారం అభివృద్ధి చెందింది. నిత్యం రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు వ్యాపారం జరుగుతున్నట్లు సంఘం అధ్యక్షురాలు సంతోష తెలిపారు. రుచికి, శుచికి మహిళా శక్తి క్యాంటిన్ కేరాఫ్‌గా మారింది. దీంతో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు సంకల్పించింది.

ఆ ఊరిలో 60మంది..



సంక్రాంతి పండుగకు వచ్చిన ఆర్మీ ఉద్యోగులను సన్మానిస్తున్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్

కుల్కచర్ల: బండవెల్కిచర్ల.. కుల్కచర్ల మండలంలోని ఓ చిన్న గ్రామం.. కానీ దేశ రక్షణలో మాత్రం గ్రామం పాత్ర ఘనం.. దాదాపు 60 మంది ఆర్మీలో చేరి వివిధ కేటగిరీలలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి యువకుడి అడుగులు ఆర్మీ వైపే పడతాయి. దేశ రక్షణే కాదు.. జన్మనిచ్చిన ఊరికీ సేవ చేస్తుంటారు. పండుగల సమయంలో గ్రామాలకు వచ్చే సైనికులు యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తుంటారు.. సంక్రాంతి పండుగకు వచ్చిన ఆర్మీ ఉద్యోగులను పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.

భారత్ – చైనా సరిహద్దులో..

పక్క ఫొటోలో కనిపిస్తున్న జెట్టూరి అంజిలయ్య భారత్ – చైనా సరిహద్దులోని నాథుల బార్డర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆర్మీలో ఉద్యోగం చేయడం గొప్ప వరమని భావిస్తున్నట్లు తెలిపాడు. దేశ సేవ చేయడం అందరికీ రాదని.. తనకు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



భారత్ – చైనా సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్న జెట్టూరి అంజిలయ్య



కాంగో దేశంలో వైద్య సేవలు అందిస్తున్న శ్రీనివాస్

ఐక్యరాజ్యసమితిలో ప్రాతినిధ్యం

భారత ఆర్మీలో ఉద్యోగం పొందిన బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన అన్నసారం శ్రీనివాస్ ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందించారు. ముఖ్యంగా భూకంపాలు, వరదలు, ప్రకృతి విపత్తులు వచ్చిన సందర్భంలో ఐక్యరాజ్యసమితి తరఫున వైద్యం చేశారు.

అటు వైద్యవృత్తి.. ఇటు సామాజిక సేవ

- అందాల పోటీల్లోనూ సత్తా
- విభిన్న రంగాల్లో రాణిస్తున్న డా.నూదిని సుష్మారెడ్డి





ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో డా.సుష్మారెడ్డి

ఆమనగల్లు: విభిన్న రంగాల్లో రాణిస్తున్నారు మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన డా.నూదిని సుష్మారెడ్డి. అటు డాక్టర్‌గా.. ఇటు సామాజికవేత్తగా.. మరోవైపు అందాల పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. దంతవైద్యురాలిగా తొమ్మిదేళ్లుగా సేవలు అందిస్తున్నారు. హైదరాబాద్, కడ్తాల్, కందుకూరు, ఇబ్రహీంపట్నంలో వైద్యశాలలు నిర్వహిస్తున్నారు. తరచూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. 2015లో శ్రేష్ట ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇప్పిస్తున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్, షూ పంపిణీ చేశారు.

తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

2022లో ఆజాదీక అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 75 నిరంతర దంతవైద్య శిబిరాలు నిర్వహించిన సుష్మారెడ్డి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుంది. కలైడోస్కోప్ ఆఫ్ ది క్వీన్ అనే పుస్తకాన్ని సైతం రచించింది.

అందాల పోటీల్లో మెరిసి..

వైద్యురాలిగా, సామాజిక సేవకురాలిగా ఉన్న డా.సుష్మారెడ్డి అందాల పోటీల్లోనూ మెరిసారు. ఇటీవల శంషాబాద్‌లో మిటాప్ డైరెక్టర్ మమత త్రివేది ఆధ్వర్యంలో మిసెస్ ఇండియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ 2025 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుష్మారెడ్డి రన్నరప్‌గా నిలిచారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఎన్‌సీసీ విద్యార్థులతో కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు

కలెక్టర్ నారాయణరెడ్డి

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రతి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లు వై.కీరవాణి, డి.శ్రీదేవి, తులసి, కె.నాగచంద్రికదేవిని సత్కరించారు. ప్రజాస్వామ్యంలో ఓటర్ల పాత్ర అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో విజేతలుగా నిలచిన విద్యార్థులు అశ్విని బాయి (10వ తరగతి, చెన్నారెడ్డిగూడ), ఎ.స్నోహిత్, (10వ తరగతి, ఇర్విన్), సద్దాం ఖాన్ (10వ తరగతి, కొత్తూరు)కు, ఎన్నికల్లో పని చేసిన ఎనిమిది నియోజకవర్గాల బీఎల్‌ఓలకు అవార్డులను అందజేశారు. యువ ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్న పోలే మానస, దూస కీర్తన, ఎం.దివ్య, కంబం ఉదయ్ కుమార్, గోల్కొండ రామకృష్ణ, భరత్, కేతవత ఆకాశ్‌కు ఓటర్ కార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల్లో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా గ్రామీణాభివృద్ధి పీడీ శ్రీలత, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎవరూ ఆందోళనకు గురికావద్దు
- ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టించొద్దు
- అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



మహేశ్వరంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

మహేశ్వరం: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో సుమారు రూ.1.65 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించి, భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజలను గందరగోళానికి గురిచేసి అనవసరంగా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయెుద్దని హితవు పలికారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు. పథకాలు అందనివారు ఆందోళనకు గురికావద్దని, తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, పీసీసీ సభ్యుడు దేవ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ ఎంపీపీ కోరుపోలు రఘుమారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం

కందుకూరు: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రూ.1.935 కోట్లతో వివిధ గ్రామాల్లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి శనివారం కందుకూరులో శంకుస్థాపన చేశారు. అనంతరం ఫ్యూచర్‌సిటీ ప్రాంతంలో స్కిల్ యూనివర్సిటీకి కేటాయించిన భూమిని మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, ఎస్.మల్లేష్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శమంత, పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎస్.కృష్ణనాయక్, రాణాప్రతాప్‌రెడి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్లా సాది, కమిషనర్ వెంకట్రామ్, తహసీల్దార్ ఇందిరాదేవి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

తుక్కుగూడ: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో సాంస్కృతిక కళా భవనం, ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ హేమలత, కమిషనర్ వాణి, డీఈఈ యాదయ్య, ఏఈ గుణాకర్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

మీర్‌పేట: మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, తహసీల్దార్ ఇందిరాదేవి, కమిషనర్ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం



నియామకపత్రం అందజేస్తున్న నేతలు

షాద్‌నగర్: ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మా మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధి మొగిలిగిద్ద గ్రామంలో సమితి నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆవుల రవి, అధికార ప్రతినిధిగా మన్‌మర్రి జంగయ్య, ఉపాధ్యక్షుడిగా శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా అరుణ్, కార్యదర్శిగా విజయ్‌కుమార్, కోశాధికారిగా రామయ్య, ప్రచార కార్యదర్శిగా ప్రశాంత్, గౌరవ అధ్యక్షులుగా రాములు, సురేందర్, గౌరవ సలహాదారులుగా యాదయ్య, సురేందర్, నర్సింహులు, జంగయ్య, పాండు, నర్సింహులు, శంకరయ్య, యాదయ్యలను నియమించారు. నూతన కమిటీ సభ్యులకు సమితి జిల్లా అధ్యక్షుడు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, సాయికుమార్, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

యాచారం: తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. మండల పరిధి చింతుల్ల గ్రామానికి చెందిన కాంటేకర్ రమేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 19న తీర్థయాత్రలకు వెళ్లాడు. అనంతరం శనివారం మధ్యాహ్నం ఇంటికి రాగా.. తాళం పగులగొట్టి ఉంది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు తులాల బంగారు నగలు, 10 తులాల వెండి, రూ.50 వేల నగదు చోరీ అయినట్లు రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహారావు తెలిపారు.



పెళ్లి చేసుకోమంటే ప్రాణం తీశాడు

- మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు
- నిందితుడి గతమంతా నేర చరిత్రే..
- వివరాలు వెల్లడించిన ఏసీపీ రంగస్వామి



శివలీల (ఫైల్)



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రంగస్వామి

షాద్‌నగర్ రూరల్: వితంతువులను లక్ష్యంగా చేసుకుంటాడు.. పరిచయం చేసుకొని వివాహేతర సంబంధం సాగిస్తాడు.. కొంత కాలం సహజీవనం చేస్తాడు.. పెళ్లి చేసుకోమని అడిగితే ప్రాణం తీస్తాడు. ఇదీ అతగాడి నేర ప్రవృత్తి.. షాద్‌నగర్ పట్టణంలోని సంగమేశ్వర లాడ్జిలో ఈ నెల 20న జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించిన వివరాలను శనివారం ఏసీపీ రంగస్వామి, సీఐ విజయ్‌కుమార్ వెల్లడించారు.

ఉపాధి కోసం వచ్చి

ఏపీలోని కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం, బండమీది అగ్రహారం గ్రామానికి చెందిన అంద్రి దేవదాసు ఐదు నెలల క్రితం ఉపాధి వెతుక్కుంటూ షాద్‌నగర్‌కు వలస వచ్చాడు. నందిగామ మండలం పరిధిలోని కన్హా శాంతివనంలో ప్రైవేట్ వార్డెన్‌గా చేరాడు. ఫరూఖ్‌నగర్ మండలం, కందివనం సమీపంలోని పిట్టలగడ్డకు చెందిన శివలీల(35) భర్త చనిపోవడంతో తల్లిగారి ఊరైన నందిగామ మండలం నర్సప్పగూడలో నివాసం ఉంటూ కన్హా శాంతివనంలో హౌస్ కీపర్‌గా పని చేస్తోంది. ఈమె భర్త చనిపోయాడని తెలుసుకున్న దేవదాసు శివలీలతో సన్నిహితంగా ఉండసాగాడు. ఈ చనువు వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఇద్దరూ కొంత కాలంగా సహజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎంతకాలం ఇలా ఉంటాం.. నన్ను పెళ్లి చేసుకుంటావా.. లేదా..? అని శివలీల నిలదీసింది. లేదంటే కేసు పెట్టి జైలుకు పంపిస్తా అని హెచ్చరించింది. దీంతో ఆమె అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్న దేవదాసు పెళ్లి చేసుకుందామని నమ్మించాడు. ఇదే విషయం మాట్లాడేందుకు రావాలని ఈనెల 20న షాద్‌నగర్‌కు రప్పించాడు. పట్టణంలోని సంగమేశ్వర లాడ్జికి తీసుకెళ్లి మాట్లాడుతున్న సమయంలో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. కోపోద్రిక్తుడైన దేవదాసు ఆమె గొంతుకు చున్నీ బిగించి హత్యచేశాడు. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత ఒంటిపై ఉన్న బంగారు చెవి కమ్మలు, వెండి పట్టీలు తీసుకుని సొంతూరుకు ఉడాయించాడు.

నిందితుడి నేర చరిత్ర

బీఏ డిగ్రీ డిప్లొమా(ఈసీఈ) చదివిన దేవదాసుకు 2012లో గుంతకల్‌కు చెందిన సుహాసినితో వివాహం జరిగింది. కొంతకాలం తర్వాత మనస్పర్థలు రావడంతో భార్య అతన్ని వదిలేసి పుట్టింటికి వెళ్లిపోయింది. విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ బేసిక్‌పై జూనియర్ లైన్‌మన్‌గా పని చేసే ఇతనికి గోనెగండ్ల మండలం బైలుప్పల గ్రామానికి చెందిన లక్ష్మితో పరిచయమైంది. ఆమెను భర్త వదిలేశాడని తెలుసుకుని కొంతకాలం సహజీవనం చేశాడు. అనంతరం ఆమె మరొకరితో మాట్లాడుతోందని అనుమానం పెంచుకుని గొంతునులిమి చంపేశాడు. శవాన్ని గుర్తుపట్టకుండా మృతదేహంపై పెట్రోలు పోసి తగులబెట్టాడు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలు తీసుకుని పారిపోయాడు. 2021లో జరిగిన ఈ కేసులో అక్కడి పోలీసులు దేవదాసును అరెస్టుచేసి ఆదోని జైలుకు పంపారు.

హత్యాయత్నం.. రౌడీషీట్

జైలు నుంచి వచ్చిన దేవదాసు 2023లో కర్నూల్‌లోని ఓ టిఫిన్ సెంటర్‌లో పనిచేసే లక్ష్మిని పరిచయం చేసుకుని ఆమెతో వివాహేతర సంబంధం కొనసాగించాడు. ఈ విషయం లక్ష్మి భర్త రమేశ్‌కు తెలియడంతో అతని అడ్డు తొలగించుకోవాలని భావించాడు. 2024 జనవరి 4న లక్ష్మి ఇంటికి వెళ్లి కత్తితో రమేశ్‌పై హత్యాయత్నం చేశాడు. ఈ కేసులో మరోసారి అరెస్టు కావడంతో కర్నూల్ జైలుకు వెళ్లాడు. కర్నూల్– 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో దేవదాసుపై రౌడీషీట్ నమోదు చేశారు. పోలీసులు నిఘా పెట్టడంతో ఎక్కడికైనా వెళ్లి పని చేసుకోవాలని నిర్ణయించుకుని 2024 ఆగస్టులో షాద్‌నగర్‌కు వచ్చాడు.

సొంతూరులో పట్టుకుని

శివలీల మృతిపై కేసు నమోదు చేసుకున్న నందిగామ పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించారు. తన స్వగ్రామమైన బండమీది అగ్రహారానికి వెళ్లి పట్టుకుని విచారించగా తానే చంపినట్లు ఒప్పుకొన్నాడు. నిందితుడి నుంచి బంగారు, వెండి ఆభరణాలతో పాటు సెల్‌ఫోన్, బైక్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించిన సీఐతో పాటు ఎస్‌ఐ బలరాం, సిబ్బంది జాకీర్, కరుణాకర్, నరేందర్, రాజేశ్, సాయిచంద్ర, రాఘవేందర్‌ను ఏసీపీ రంగస్వామి అభినందించారు.

నేటి నుంచి 'భరోసా'

- నాలుగు కొత్త పథకాలకు శ్రీకారం
- 2.40 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా
- 14,284 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులపై తర్జనభర్జన
- 21 గ్రామాల్లో నేడు ప్రభుత్వ పథకాల పంపిణీ

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సాగు భూములకు 'రైతు భరోసా', సెంటు భూమి కూడా లేని వ్యవసాయ కూలీలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన పేదలకు రేషన్ కార్డుల పంపిణీ పథకాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఆదివారం గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని జిల్లాలోని 21 మండలాల పరిధిలో ఎంపిక చేసిన 21 గ్రామాల్లో ఈ పథకాలను అర్హులకు అందజేయనున్నారు. ఇప్పటికే అధికారులు గ్రామ సభలు నిర్వహించి, ఆయా పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను ప్రకటించారు. అభ్యంతరాలు, విజ్ఞప్తులు స్వీకరించి, ఆయా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన పోర్టళ్లలో నమోదు చేశారు.

ఎకరానికి రూ.6 వేలు

జిల్లాలో సాగుకు యోగ్యం కాని భూములు 54 వేలకుపైగా ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. 2.40 లక్షల మంది రైతులు రైతు భరోసాకు అర్హులుగా గుర్తించారు. ఈ మేరకు ఆయా రైతుల పాసుబుక్ నంబర్, బ్యాంకు ఖాతా నంబర్, ఆధార్ నంబర్‌లను రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేశారు. నేటి నుంచి ఆయా రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున జమ చేయనున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 14,284 మంది రైతు కూలీలను ఎంపిక చేశారు. ఉపాధి హామీ పథకంలో వరుసగా 20 రోజుల పాటు పని చేసిన భూమి లేని నిరుపేదలను ఇందుకు ఎంపిక చేశారు. ఆయా లబ్ధిదారుల జాబితాను ఇప్పటికే గ్రామ సభల్లో వెల్లడించి, అభ్యంతరాలు స్వీకరించారు. వీరి ఖాతాల్లోనూ నగదు జమ చేస్తారు.

క్షేత్ర స్థాయిలో సర్వే

సొంతంగా స్థలం ఉండి, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రజాపాలన, కులగణన సహా గ్రామ సభల ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. మహేశ్వరం, ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి, చేవెళ్ల, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వచ్చాయి. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే చేపట్టారు. అర్హులను గుర్తించి, వారి జాబితాను ఇటీవల గ్రామ సభల్లోనూ ప్రకటింటించిన విషయం తెలిసిందే. స్థానికుల నుంచి భారీగా అభ్యంతరాలు వ్యక్తం కావడం, గ్రామ సభల్లో కొత్తగా 48,338 దరఖాస్తులు అందడంతో ఈ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రకటన ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు విశ్వసనీయ సమాచారం.

రేషన్‌కార్డులపై అయోమయం

నిరుపేదలకు రేషన్‌కార్డుల జారీ, లబ్ధిదారుల ఎంపిక వంటి అంశంపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని ఈ పథకం ప్రారంభానికే పరిమితం కానున్నట్లు తెలిసింది. మీ సేవా కేంద్రాల ద్వారా రేషన్ కార్డుల కోసం 1,53,874 దరఖాస్తులు రాగా, ప్రజాపాలన, గ్రామ సభల ద్వారా 79,809 దరఖాస్తులు అందాయి. వీటిని పరిశీలించి, కార్డులు జారీ చేసేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం జిల్లాలో 5,58,410 ఆహార భద్రత కార్డులు ఉండగా, వీటి పరిధిలో 18,22,532 మంది సభ్యులు ఉన్నారు. కొత్తకార్డుల జారీతో వీటి సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

■ సాగర్ హైవే ఫార్మ్ ల్యాండ్స్ కలవు. కడ్తల్, యాచారం, మాల్‌లో DTCP Approved ప్లాట్స్ కలవు. ఫోన్: 9618081560, 6281387190 [SCA25001402]

■ గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 9948779955 [G-9857]

■ గుంటూరు సిటీ గోరంట్ల అంజలి, కల్పతరువు, GPR చలపతి, లాం, వెనిగండ్ల, అగతవరప్పాడు, రెడ్డిపాలెం ప్లాట్స్ అ/కొ జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. సంప్ర॥ 9553555773 [G-820173]

FOR SALE

■ విజయవాడ, కరెన్సీనగర్ ఆయుష్‌హాస్పిటల్ రోడ్డులో ప్రముఖ హోటల్ అమ్మకంనకు కలదు. Govt. హాస్పిటల్ దగ్గర, మహానాడు రోడ్డు. సంప్ర : ✆ 94944 66066 [B-1272]

FLAT FOR SALE

■ 2 BHK Flat, 3rd Flr, 1000 Sft, separate pooja, as per vastu, near main road Saleem Nagar, Malakpet. Ph:9963554481 [HA-15396]

■ New Flats For Sale at Surya Nagar, Alwal, 1125 sft, 2BHK, 1st, 2nd, 3rd, 4th Floors, Ready to Occupy, 5000 per Sq.Ft, UDS 48 Sq.Yds per Flat, Loan Available No Brokers. Ph: 9703361333 [HA-6227]

■ 2BHK Flat E/F, 2nd Floor 850 Sft, 10 yrs old, S N Colony, Nagaram, ECIL, HYD. 26 Lacs (Negotiable) Ph: 9030091356 [HA-99642]

HOUSE FOR SALE

■ Warasiguda, Boudhanagar 202 Sq.Yds Indp House (W/F, 30 ft road) at Raghavendra Colony. Ph: 7981811832, 9666233839 [SCA25001404]

LAND FOR SALE

■ ద్వారకా తిరుమల నుండి 9 కి.మీ. దూరంలో ఫామ్ ఆయిల్ తోట (6 ఎకరాలు + బోర్) మరియు 6 ఎకరాలు + బోర్‌తో సిహెచ్.పోతెపల్లి గ్రామంలో అమ్మబడును. ఫోన్: 9581050803, 9182641766, 9533664222 [HA-3492]

PLOT FOR SALE

■ కమర్షియల్ Plots For సేల్. శ్రీశైలం హైవే ఫేసింగ్ @ కందుకూరు గేటెడ్ కమ్యూనిటీ, Near ఫ్యూచర్ సిటీ, 4th సిటీ. Ph: 9849905169, 8008193643 [HA-15115]

■ కేవలం గజం Rs.6,999/- మాత్రమే, DTCP లేఔట్ @ షాద్‌నగర్, రంగారెడ్డి గూడ, బెంగళూర్ హైవే & గజం Rs. 23,000/- HMDA లేఔట్ @ రుద్రారం, ముంబై హైవే సంప్ర: 7981301969 [H-783651]

■ గజం 2500/– మాత్రమే విజయవాడ హైవే, నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, గెస్ట్‌హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాల (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర : 6300892319 [HA-1191]

■ VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ., బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు కంచికచర్లలో DTCP, AP CRDA ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర: 93985 76997 [B-154]

■ Plots, Apartment Flats & Independent Houses for Sale. Contact: 9246340719, 9849737785, 8019145689 [HA-5005]

■ Shadnagar Bus Stand 2km DTCP/RERA/Bank loans. Villa Plots. Ready to construct. Well developed gated community. Ph: 8179243498 [HA-99529]

SALE/LEASE

■ Hyderabadలో బంజారాహిల్స్ నందు శారదా సదన్‌లో 3rd Floorలో గల 1500 S.ft. Commercial space అమ్మబడును లేదా లీజ్‌కు ఇవ్వబడును. Cont: 9623819521, 9704941283. [SCA25001358]

TO-LET

■ రన్నింగ్ హోటల్ రెంటుకి ఇవ్వబడును. జీడిమెట్ల 9848454499 [SCA25001403]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9100329739 [H-800523]

BUSINESS OFFER

■ Hydలో సొంత ఇల్లు ఉన్న వారికి షూరిటీ లేకుండా 5-50 లక్షల కమిట్‌మెంట్ (చెక్కులు/ ప్రామిసరీ నోట్‌పై) చిట్స్ ఇవ్వబడును. ఫోన్: 9160084120 [HA-15417]

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబీ డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 9643010487, 8376089771, 011-25920179 [DA-6200]

INSURANCE

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747 [HA-14797]

HOME NEEDS

PEST CONTROL

■ వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్ 5 సం॥ వారంటీతో చెదలు, (బొద్దింకలు, నల్లులు, బల్లులు) నివారించే సంస్థ, హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్. ఫోన్: 7981533849/ 9059989604 [HA-1097]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, NAGARAGUDEM PUSHPAMMA D/o. Bobbli Penta Reddy, R/o. 8-3-169/60/484, Indranagar, Borabanda, Hyd-18. Have changed my name as NAGARAGUDEM NARMADA W/o. N Panduranga Reddy [SCA25001363]

■ I, Adduri Suchitha Rao W/o Adduri Venkateshwer Rao R/o Flat No. H301, Accurate wind chimes, Narsingi, Gandipet changed my name from Kodati Suchitha to ADDURI SUCHITHA RAO for all purposes [SCA25001393]

■ I, Kunagalla Yadamma D/o K Venkataiah R/o H.No. 3-97/75, Azeem pet (V), Addagudur (M), Yadadri Bhongiri (D), PIN Code-508277. TS. Have changed my Name As KUNAGALLA LAXMISARAH with immediate effect. [SCA25001391]

■ I, Mamatha Chetti wife of Chetti Mahender, residing at H.No. 1-30, St. No. 2, Gachibowli, R.R. Dist., confirm that "Burra Nagasumathi" and "Chetti Mamatha" are the same person, referring to myself, to address a discrepancy in my son Kaushik Chetti's certificates. [SCA25001398]

LOST

■ I, Manda Tanvi Sri W/o Solasa Sai Saketh Krishna, Lost My Original Passport No: M8228129, While Travelling From Tadepalligudem To Hyderabad. If Any Found Plz Cal:9550980042 [SCA25001407]

OLD AGE HOME

■ వృద్ధులు, NRI'S, విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, దీర్ఘకాలిక మంచానుున్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్. ఉప్పల్ & ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'x' రోడ్, భోజన వసతితో. 7981467036, 9391039990, 9949520296 [H-783367]

TOURS & TRAVELS

■ మహాకుంభమేళా యాత్ర : 30/1, ప్రయాగ్ రాజ్, అయోధ్య, కాశీ - A/C స్లీపర్ బస్సు 7 రో. 19,000/- టిఫిన్+భోజనంతో మా టూర్స్ ✆ 63042 30161, 94936 52100 [B-7863]

Wanted

■ Door to Door హౌస్ కీపింగ్ ప్రోడక్ట్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ (Female) కావలెను. జీతం 15000/–, అల్వాల్. ఫోన్: 8500092558 [HA-33744]

■ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు ప్రింటింగ్ మిషన్, కటింగ్ మిషన్ ఆపరేటర్, బైండర్స్, అనుభవం ఉన్నవారు కావలెను. ESI, PF కలదు. సంప్రదించండి. 9393247676 [SCA25001361]

■ పెద్దాయనను చూసుకోవడానికి కేర్ టేకర్ & హాస్టల్‌లో పనిచేయడానికి పని మనిషి కావలెను. జీతం + వసతి. ఫోన్: 8367679977 [SCA25001400]

■ హైదరాబాద్‌లో ఇంట్లో ఉండి సీనియర్ సిటిజన్‌ను చూసుకుంటు, ఇంటి మరియు వంట పనిలో అనుభవంగల 50 సం॥లోపు వయసుఉన్న మగమనిషి కావలెను.8019188715 [SCA25001397]

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వార్డెన్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-15309]

■ పనివారు కావలెను. Hyd/ బెంగళూరులో ఉండి ఇంటి, వంటపని వృద్ధుల సేవ, పిల్లల పోషణకి స్త్రీలు కావలెను. ఫోన్: 9391912949, 040-4012337 [SCA25001074]

■ వంట, ఇంటి పని, పిల్లలను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి కేర్ టేకర్స్ పంపబడును. ఫోన్: 6309807798, 9121099519 స్త్రీ/పు వర్కర్స్ కావలెను. [SCA25001213]

■ హైదరాబాద్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట/ఇంటిపని చేయుటకు భార్యా, భర్తలు కావలెను. మంచి జీతం + వసతి కల్పించబడును. 9542581176 [SCA25001360]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (హైదరాబాద్ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్, భో+ వసతి +జీతం: 16-22000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్. ✆ 91332 71122, 95534 61177 [B-1266958]

■ రావూస్ సెక్యూరిటీ (జహీరాబాద్)లో పని.కు సెక్యూరిటీ సూ.వైజర్స్. జీ: 20K & గార్డ్స్ జీ: 16k.12hrs. ఫ్రీభోవసతి. ఫోన్: 8686512852, 9666249852 [SCA25001376]

■ అమీర్‌పేట్‌లో 12గం॥ పనివె ASO జీ:18వేలు. సెక్యూరిటీ సూ వైజర్స్ 16 వేలు. సెగార్డ్స్ 14 వేలు. ఫోన్: 7032086797, 9949830907 [SCA25001359]

■ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం : 20,000 నుండి 25,000 వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్ : 95027 12418. [M-1256048]

■ త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీతం: 18K. Ph: 9160900024, 9640400073 [SCA25001362]

■ ప్రముఖ మైనింగ్ కంపెనీకి 5-10 సం॥ అనుభవం గల HR / ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్, టిప్పర్ IT డీజిల్ మెకానిక్స్-2, Sr & Jr ఎలక్ట్రీషియన్స్-2 వెంటనే కావలెను. కేశవ్: 99894 88310 [B-454]

■ నెట్‌వర్క్ లీడర్స్ కావలెను. Swaminee LIFE Pvt Ltd రోజుకి Rs.3 వేలు- Rs. 30 వేలు సంపాదించండి! కేవలం Rs.1680 రూపాయలు ఒక్కసారి పెట్టుబడితో సొంత వ్యాపారం ప్రారంభించండి సంప్ర: రోజా 9948828841 [HA-1393]

■ Wanted Marketing Directors, Associates, Executives and Telecallers @ SRG Groups Real Estate, Ameerpet. Ph: 9347791678 [HA-974]

■ Required Telecallers and P.RO'S for Educational institutions Contact:- 7330945449. [SCA25001401]

■ Wanted Shine Print Requires Balwant Machine Hot Foiling Operator. Redhills, Lakdikapool, Hyd. 6300672651, 9700367548 [HA-15395]

■ Wanted 100 Data Entry Operators in shifts 30 w.p.m Speed is Required. Call/Whatsapp Resume. Ph: 83670 48979, 92477 55671 [V-2111]

■ Wanted Female Receptionists and Male Marketing Executives in a Reputed Educational Organisation. Qualification Any Inter / Degree. Age Limit: 25 to 45years. Salary Upto: 13,000/- working Location: Dilshuknagar. Contact: 9248733362, 9100069434 [G-5830]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక: ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell :9912225453

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పలి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

పురపాలికలలో ప్రత్యేక పాలన

మున్సిపల్, కార్పొరేషన్ల పాలకవర్గాల గడువు నేటితో ముగియనుంది. ఐదేళ్ల పాటు ప్రజలకు సేవలు అందించిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మేయర్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఇక మాజీలు కానున్నారు. గడువులోగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన అనివార్యం అయింది.

- నేటితో ముగియనున్న మున్సిపాలిటీల పదవీకాలం
- గ్రేటర్‌లో విలీనం, కార్పొరేషన్ల ఏర్పాటుపై కొరవడిన స్పష్టత



తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం

తుర్కయంజాల్: జిల్లాలో మీర్‌పేట, బడంగ్‌పేట, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్లు, తుర్కయంజాల్, పెద్దఅంబర్‌పేట, ఆదిబట్ల, ఇబ్రహీంపట్నం, జల్‌పల్లి, తుక్కుగూడ, శంషాబాద్, షాద్‌నగర్, శంకర్‌పల్లి, నార్సింగ్, మణికొండ, ఆమనగల్లు మున్సిపాలిటీలు ఉన్నాయి. అన్నింటి పాలకవర్గం గడువు నేటితో ముగియనుంది.

విలీనంపై సస్పెన్స్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఔటర్ రింగురోడ్డు లోపలి కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను గ్రేటర్‌లో విలీనం చేసే విషయాన్ని పరిశీలిస్తామని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రస్తావించారు. అధికారులు అదే చెప్పారు. ఆ తరువాత నేటి వరకు ప్రభుత్వం దీనిపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. దీంతో శివారు ప్రాంతాల్లోని ప్రజలు, నాయకుల్లో అయోమయం నెలకొంది. ఏ నలుగురు నోట విన్నా.. ఇదే అంశం చర్చకు వస్తోంది.

రిజర్వేషన్ల తరువాతే ఎన్నికలు

ఇప్పటికే గ్రామ పంచాయతీలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ (స్థానిక సంస్థల) పాలకవర్గాల గడువు ముగిసినా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదు. నవంబరులో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, లోకల్‌బాడీలో బీసీల రిజర్వేషన్ల అంశంపై సర్వే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టత రానుంది. ఆ తరువాతే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. అనంతరం మున్సిపాలిటీలు కార్పొరేషన్ల ఎన్నికల క్లారిటీ రానుంది. ఇదిలా ఉండగా.. ఔటర్ రింగురోడ్డు పరిధి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేయడమా? లేక రెండు లేదా మూడు కార్పొరేషన్ల ఏర్పాటు అనేది ఇంకా తేలలేదు. ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి, సాధ్యాసాధ్యాలను తెలుసుకోనుంది. ఆ తరువాతే నిర్ణయం వెలువడనుంది.

మానవ అక్రమ రవాణా అరికట్టాలి



మాట్లాడుతున్న సీడీపీఓ ఎప్సీబా

శంకర్‌పల్లి: మానవ అక్రమ రవాణాతో ఎంతో ఆడపిల్లల జీవితాలు నాశనమవుతున్నాయని, దీనిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీడీపీఓ ఎప్సీబా అన్నారు. మానవ అక్రమ రవాణా నిర్మూలనపై శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థతో కలిసి ఆమె అంగన్‌వాడీ టీచర్లకు రెండురోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయగా.. శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా సంస్థ కో–ఆర్డినేటర్ సురేశ్‌కుమార్, సీడీపీఓ మాట్లాడుతూ.. ఏ పని చేయడం చేతకాని వారు, సులభంగా డబ్బు సంపాదించుకునేందుకుగాను మానవ అక్రమ రవాణాను ఒక వృత్తిగా ఎంచుకుంటున్నారన్నారు. దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించి, రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజ్వల స్వచ్ఛంద గత 28 సంవత్సరాల నుంచి మహిళల కోసం పోరాడుతోందని, ఇప్పటివరకు 29,500 మంది మహిళలను కాపాడినట్లు సంస్థ కో–ఆర్డినేటర్ తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది అంబర్‌సింగ్, మిథాలీరాజ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశస్వినీ, సిబ్బంది సునీత, శకుంతల, రేవతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అనుదీప్ దురిశెట్టికి 'బెస్ట్ ఎలక్టోరల్ పార్టిసిపేట్' అవార్డు

సాక్షి, సిటీబ్యూరో: స్వీప్ కార్యక్రమం ద్వారా యువతను చైతన్యవంతం చేయడంతో పాటు ఓటరు శాతాన్ని పెంచినందుకు గాను హైదరాబాద్ ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి బెస్ట్ ఎలక్టోరల్ పార్టిసిపేట్ అవార్డు–2024 దక్కింది. శనివారం రవీంద్ర భారతిలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా అనుదీప్ ఈ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, డిప్యూటీ సీఈఓ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

రైలుకింద పడి మహిళ ఆత్మహత్య

షాద్‌నగర్‌రూరల్: రైలుకింద పడి గుర్తు తెలియని మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన శనివారం రాత్రి పట్టణంలోని కేశంపేట రైల్వేగేటు వద్ద చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహిళ(25) విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి, తీవ్ర గాయాలతో మృతి చెందింది. మృతురాలి ఒంటిపై మెరూన్, బ్లాక్ కలర్ పంజాబీ డ్రస్ ఉంది. ఆమె వివరాలు తెలిసినా, ఆచూకీ లభించినా 9848090426 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించామని, స్టేషన్ మాస్టర్ ఠాగూర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

విధి నిర్వహణలో బాధ్యతగా పని చేయాలి



మైలార్‌దేవ్‌పల్లి: విధి నిర్వహణలో ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేయాలని రాజేంద్రనగర్ డివిజన్ డీఈ పి.రత్నాకర్‌రావు అన్నారు. విద్యుత్ కార్యాలయంలో శనివారం విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం రాజేంద్రనగర్ డివిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం డైరీని ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు ఎ.శ్రీహరిరావు, ప్రధాన కార్యదర్శి ఎంఏ అజీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శ్రీనివాస్, అడిషనల్ సెక్రటరీ రమణ, కోశాధికారి వి.వరప్రసాద్ పాల్గొన్నారు.